## జాతిని నడిపించిన గొప్ప యోధుడు

# నేతాజీ..

- నేతాజీ దేశ భక్తి, క్రమశిక్షణ స్ఫూర్తిదాయకం
- నేతాజీకి బీఆర్ఎస్ లోక్‌సభాపక్ష నేత, ఎంపీ నామ ఘన నివాళి

4లో



keratam.in www.digital.keratam.in

# కెరటం

డిజిటల్ విప్లవం

మంగళవారం 24, జనవరి 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# సమస్యల పరిష్కారానికే గ్రీవెన్స్

## రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

### గ్రీవెన్స్ ఫిర్యాదులపై సత్వర పరిష్కారం: కలెక్టర్ వీపీ గౌతమ్



(ఖమ్మం టౌన్-కెరటం న్యూస్) :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సామాన్యుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి అనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఈ కార్యక్రమం ద్వారా సామాన్యుల అనేక సమస్యలు పరిష్కారం అవుతున్నాయని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఖమ్మం జిల్లా నూతన ఇంటగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ కాంప్లెక్స్ హాల్ నందు జరిగిన తొలి ప్రజావాణి లో ముఖ్య అతిథిగా మిగతా 2లో..

## ఫిర్యాదులపై సత్వర పరిష్కారం

### కలెక్టర్ వీపీ గౌతమ్

ప్రజా ఫిర్యాదులను ప్రాధాన్యత క్రమంలో సత్వర పరిష్కార చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ జిల్లా స్థాయి అధికారులను ఆదేశించారు. సోమవారం ఈ నెల 18 న ప్రారంభించుకున్న సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన "గ్రీవెన్స్ డే" లో పలు సమస్యలకు సంబంధించి అర్జీదారులు సమర్పించిన దరఖాస్తులను స్వీకరించి సంబంధిత



మిగతా 2లో..

## జర్నలిస్టులకు ఇచ్చిన హామీని

# త్వరలో అమలు చేస్తాం

### ఉమ్మడి జిల్లా జర్నలిస్టుల బాధ్యత నా భుజస్కంధాలపై ఉంది: పువ్వాడ

(ఖమ్మం బ్యూరో-కెరటం న్యూస్) :

సీఎం కేసీఆర్ బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ నిండు భారీ బహిరంగ సభ,మూడు రాష్ట్రాల సీఎంలు, లక్షలాది ప్రజల సమక్షంలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఒక్క నెలలో కేటాయిస్తామని, ఆ భరోసాను నాకు...ఆర్థికశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావులకు అప్పగించిన ఇండ్ల స్థలాల కేటాయింపును అతిత్వరలో పూర్తి చేసేందుకు కృషి చేస్తానని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్పష్టం చేశారు. ఉమ్మడి జిల్లాలోని జర్నలిస్టులకు ఇండ్ల మిగతా 2లో..




# సేవకు సత్కారం!

- అఫ్జల్ హసన్‌కు అరుదైన గౌరవం..
- జాతీయ సమైఖ్యతా అవార్డు ప్రధానం..
- హర్షం వ్యక్తం చేస్తున్న ఖమ్మం జిల్లా టీఎన్జీవోలు జేఏసీ నాయకులు..

5లో



# సమస్యల పరిష్కారానికే గ్రీవెన్స్



(మొదటిపేజీ తరువాయి..)

మంత్రి పువ్వాడ హాజరయ్యారు. దేశంలో ఎవరికి దక్కని అరుదైన గౌరవం మన ఖమ్మం జిల్లాకు దక్కడం చాలా గర్వంగా ఉందన్నారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్ ప్రారంభోత్సవానికి నలుగురు ముఖ్యమంత్రులు, ఒక మాజి ముఖ్యమంత్రి చేత మన కలెక్టరేట్ ప్రారంభించుకుని కలెక్టర్ వి.పి.గౌతమ్ గారిని తన సీట్ లో కూర్చోబెట్టిన అరుదైన, అద్భుతమైన గౌరవం ఇప్పటి వరకు దేశంలోనే ఎక్కడ జరగలేదని, ఇక జరగబోదని స్పష్టం చేశారు. ఆయా శాఖల అధికారులు పిర్యాదుదారులను తమ బిడ్డల వలె వారికి అందాల్సిన న్యాయం చేయాలని, మన తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సేవలు, ప్రభుత్వ పథకాలు, ఇతర పనులు చేయాల్సిన బాధ్యత మీ పై ఉందన్నారు. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి ఎలా తీసుకువెళ్లాలో తెలియక సామాన్య ప్రజలు అనేక ఇబ్బందులకు గురి అవుతుండేవారని, తెలంగాణ ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కోసం ఎప్పుడైతే కొత్త జిల్లాలను ఏర్పాటు చేసి, వారి సమస్యల్ని జిల్లా కలెక్టర్ అధ్వర్యంలో అన్ని శాఖల జిల్లా అధికారులు ఒకే వేదిక ద్వారా సామాన్యుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ప్రభుత్వ విధి విధానాల అమలు, ప్రజలకు సరైన పాలన, క్షేత్ర స్థాయిలో సంక్షేమ పథకాలు అందని వారికి ప్రజా వాణి ద్వారా అందించడం జరిగిందన్నారు. అన్ని కార్యాలయాలు ఒకే సముదాయంలో ఉండటం వల్ల ప్రజల సమస్య ఒక్క దగ్గరే పరిష్కారం అవుతాయని, మరెక్కడికి వెళ్లాల్సిన పని లేదని, ప్రజల సౌకర్యార్థం ఖమ్మం నగరం నుండి జిల్లా కలెక్టరేట్ వరకు ఆర్టీసి సిటీ బస్సులను నడుపుతామని పేర్కొన్నారు. అనంతరం నూతన కలెక్టరేట్ లోకి మారి విధులు ప్రారంబించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ గారికి, అన్ని శాఖల అధికారులకు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఫిర్యాదులపై సత్వర పరిష్కారం

(మొదటిపేజీ తరువాయి..)

శాఖల అధికారులకు తగు చర్యలకై ఆదేశించారు. నేలకొండపల్లి మండలం నేలకొండపల్లికి చెందిన టి. పుల్లమ్మ తనకు వృద్ధాప్య పింఛను మంజూరు చేయగరలని సమర్పించిన దరఖాస్తును, ఖమ్మం నగరం పంపింగ్వల్లు చెందిన ఎం.పి.సఫియా తన కుమారుడు మానసిక వికలాంగుడని వికలాంగుల పించను మంజూరు చేయగరలని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారికి ఆదేశించినారు. ఇంటూరి పుల్లయ్య కాంట్రాక్టర్ తను గవర్నమెంట్ ఆయుర్వేదిక్ డిస్పెన్సరీ నందు యోగా షెడ్డు నిర్మాణం చేయడం జరిగినదని అట్టి నిర్మాణపు బిల్లులు చెల్లించగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా వైద్య అధికారిని ఆదేశించారు. ఖమ్మం నగరం రమణ గుట్టకు చెందిన దాసరి సుజాత తనకు రమణా గుట్ట ప్రాంతంలో ఇం.నెం. 11-11-206లో గత 13 సంవత్సరములుగా ఉంటున్నామని అట్టి ఇంటిని జి.ఓ 59 ప్రకారం రెగ్యులరైజ్ నిమిత్తం దరఖాస్తు చేయడం జరిగినదని అట్టి రెగ్యులరైజేషన్కు సంబంధించి ఫీజు చెల్లించాల్సిందిగా మెసేజ్ వచ్చినదని అట్టి ఫీజు అధికంగా వేయడం జరిగినదని అట్టి ఫీజును 2014లో మార్కెట్ ధరకు తగ్గించగలరని సమర్పించిన దరకాస్తును పరిశీలించవలసినదిగా ఎడ్మినిస్ట్రేషన్ అధికారిని ఆదేశించినారు. వేంసూరు మండలం అడసర్లపాడు గ్రామంకు చెందిన గంటా కిరణ్కుమార్ తనకు అడసర్లపాడు గ్రామ రెవన్యూ దాఖల సర్వేనెం. 186/5 లో గల 0-15కు 1-బి రాకపోవడంతో రైతుబంధు నిలిచిపోయిందని దాన్ని పునరుద్ధరించగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా తహశీల్దారును ఆదేశించినారు. కల్లూరు మండలంకు చెందిన వెన్నం బసవయ్య తనకు లక్ష్మీపురం రెవెన్యూ గ్రామంలో సర్వేనెం. 52/2 మింజుమిలె 20ఎ భూమి ధరణిలో నమోదు చేయబడినదని అట్టి భూమికి పాసుపుస్తకము ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలకై పి.ఓ.బిని ఆదేశించినారు. రఘునాథపాలెం మండలం జింకల తండాకు చెందిన బోడా శంకర్ తనకు రఘునాథపాలెం మండలం రెవెన్యూ సర్వేనెం. 30లో య.2-04 కుంటల వ్యవసాయభూమిని ప్రభుత్వం స్వాధీనపర్చుకొని టి.ఎస్.ఎస్.డి.సి కోల్డ్ స్టోరేజ్ నిర్మాణం చేయడం జరుగుతున్నదని జింకలతండా గ్రామం వద్ద నూతనంగా నిర్మించబడిన తెలంగాణ వేర్ హౌసింగ్ కార్పోరేషన్ గోడౌన్లో ఉపాధి కల్పించగలరని సమర్పించిన దరఖాస్తును సంబంధిత అధికారులను పరిశీలించి తగు చర్య నిమిత్తం ఆదేశించినారు.

# జర్నలిస్టులకు ఇచ్చిన హామీని త్వరలో అమలు చేస్తాం

(మొదటిపేజీ తరువాయి..)

స్థలాలు ఇచ్చే బాధ్యతను నా భుజస్కంధాలపై ఉంది.ఈనెల 18న జరిగిన బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ భారీ బహిరంగ సభ లో సీఎం కేసీఆర్ జర్నలిస్టు లకు ఇండ్లస్థలాలు కేటాయించాలని ఇచ్చిన హామీ మేరకు ఖమ్మం జర్నలిస్టుల పక్షాన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కృషి సల్పినందుకు గాను సోమవారం టీయూ డబ్ల్యూయుజె(టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ,సెక్రెటరీ చిర్రా రవి ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఖమ్మం నగరంలోని విడివోఎస్ కాలనిలో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్‌లో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ను జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృత్ఙతలు తెలియజేశారు.ఈ సందర్భంగా జర్నలిస్టులను ఉద్దేశించి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఇచ్చిన అస్యూరెన్స్ ను తూచా తప్పకుండా మరో మంత్రి హరీష్ రావు సహకారంతో ఇండ్ల స్థలాల కేటాయింపు చేస్తాం.ఆల్రెడీ జర్నలిస్టుల ఉమ్మడి బహిరంగ సభలో, ప్రెస్ అకాడెమీ ఛైర్మెన్ సమక్షంలోనే ఇండ్ల స్థలాల సమస్యను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని గతంలోనే తెలియజేశానని చెప్పారు. సీఎం కేసీఆర్ జర్నలిస్టులకు స్థలం కేటాయింపులో ప్రభుత్వ స్థలం లేకపోతే, ప్రైవేట్ స్థలం కొనుగోలు చేశాయిన ఇండ్ల స్థలాల ప్రక్రియను పూర్తి చేయాలని స్పష్టంగా తెలియజేశారు.ఇంత హామీ ఇచ్చిన సీఎం కేసీఆర్ కు మనం అందరం కృతజ్ఞతలు తెలపాలని సూచించారు.ఇప్పటికే జర్నలిస్టులకు అనువైన ప్రభుత్వ స్థలం చూడాలని ఉమ్మడి జిల్లా కలెక్టర్లకు సూచించినట్లు చెప్పారు. నేను ఖమ్మంలో ఉన్న జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చిన తర్వాత మిగతా నియోజకవర్గాల్లోని ఎమ్మెల్యేలకు మార్గదర్శకాలు ఇస్తానని తెలిపారు. స్థల కేటాయింపులో ఎలాంటి కోర్ట్ ప్రాబ్లమ్స్ రాకుండా ఉండేందుకు ముందు జాగ్రత్తలతో ప్రణాలికను తయారు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రెస్ క్లబ్ స్థల కేటాయింపుతో పాటుగా నిర్మాణనికి నిధులు ఇచ్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం టీయూ డబ్ల్యూయుజె(టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా జర్నలిస్టులు ఎదురు చూస్తున్న ఇండ్ల స్థలాల కోరిక మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సహకారంతో నెరవేరుతున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీయూ డబ్ల్యూయుజె(టీజేఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, కెరటం మీడియా ప్రతినిధులు వనం నాగయ్య, తుపాకుల వెంకన్న, మగినం శివకృష్ణ, మొగపోతుల సతీష్, టెంజూ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి,నగర అధ్యక్షులు బి.రాఘువ, కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కోశాధికారి కొరకొప్పుల రాంబాబు, టెంజూ అధ్యక్ష, కార్యదర్శులు యలమందల గోపి, అశోక్, లీడర్లు రాజేంద్రప్రసాద్, యం.కోటేశ్వరరావు, జానిపాషా, చక్రవర్తి, బిక్కి గోపి, బోయిన కృష్ణ పాల్గొన్నారు.

# దళితుల అభ్యున్నతికే దళితబంధు

## జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు



(చింతకాని-కెరటం న్యూస్) : మండలం నాగులవంచ గ్రామంలో పాతర్లపాడు గ్రామానికి చెందిన నిమ్మ తోట స్వర్ణ, నిమ్మ తోట నాగార్జునలకు దళిత బంధు ద్వారా మంజూరైన పెయింట్ మరియు ఎలక్ట్రికల్ రెండు యూనిట్లను ప్రారంభించిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు అనంతరం చింతకాని మండలాలకు చెందిన వివిధ గ్రామాల రాష్ట్ర రవాణా శాఖ మాత్యులు పువ్వాడ అజయ్ కుమార్ గారి సిఫారసుతో, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు గారి చొరవతో మంజూరైన 5,24,000/-లక్షల రూపాయల విలువ చేసే 14 ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను నేరుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వివిధ అనారోగ్య కారణాల వలన ఆసుపత్రిలో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న సందర్భంలో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తెలంగాణ ప్రజలకు అండగా ఉండాలనే ఉద్దేశంతో గొప్ప మనసుతో చెక్కులను మంజూరు చేసిన



ముఖ్యమంత్రి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ చెక్కులు పొందిన లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అండగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.

### సింగరాయపాలెం గ్రామ రెవెన్యూ సాగు భూములకు..

# పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయాలి

**మంత్రి అజయ్, కలెక్టర్ గౌతమ్ కు రైతులు వినతి**

**ఖమ్మం, కెరటం న్యూస్**

కొణిజర్ల మండలం సింగరాయపాలెం గ్రామ రెవెన్యూ సాగు భూములకు పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని సోమవారం నూతన కలెక్టర్ కార్యాలయం గ్రీవెన్స్ లో జిల్లా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ గౌతమ్ కు రైతులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ 1959 -60 సంవత్సరం నుంచి రైతులు స్వాధీనం లో ఉన్న సాగు భూములకు పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు కాలేదు అని అన్నారు. 60 సంవత్సరాల నుంచి ప్రభుత్వ రెవెన్యూ పహాణిల లో ఉంటు మీ పహాణి లో కూడా రైతులు ఉన్న సాగు భూములకు పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు కాలేదు అని దీని వల్ల 200 మంది రైతులు 350 ఎకరాల విస్తీర్ణంలో రైతు బంధు, రైతు బీమా పథకాలు కు నోచుకోవడం లేదని అన్నారు సిలింగ్ చట్టం



సందర్భంగా సింగరాయపాలెం 350 ఎకరాల రైతులకు జగిరిదార్ విక్రయం చేసినట్లు దృవీకరణ చేశారు అని జిల్లా కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు దొడ్డపనేని కృష్ణారజన్ రావు, బేగ్ రోషన్, కట్టా రాంబాబు, ఎస్ కె దాదా సాహెబ్,రాచ్చభంటి రామయ్య, తుమ్మలపల్లి మంగపతి తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం జిల్లాలో మాజీ ఎంపీ పొంగులేటి పర్యటన



**కెరటం న్యూస్, కొత్తగూడెం :**





ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి కొత్తగూడెం జిల్లాలో సోమవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా అశ్వారావపేట నియోజకవర్గంలోని ములకలపల్లి మండలం మాదారం గ్రామంలో జరిగిన ఊకంటి ప్రభాకర్ రావు నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొన్నారు. అదేవిధంగా బిక్కుమల్ల సత్యనారాయణ దశదిన కర్మలో పాల్గొని చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. కొత్తగూడెం నియోజకవర్గంలోని సుజాతనగర్ మండలం నర్సింహాసాగర్ గ్రామంలో జరిగిన ముత్యాలమ్మ తల్లి బొడ్రాయి ప్రతిష్ఠ వేడుకలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట పినపాక మాజీ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు, జారె ఆదినారాయణ, ఊకంటి గోపాలరావు, ఆళ్ల మురళి, టీవీ సుబ్బారెడ్డి, పల్లపు తిరుమలేష్, కటుకూరి శ్రీనివాసరావు, పూనెం చంద్రశేఖర్, బత్తుల నవీన్, బత్తుల అంజి, తూము చౌదరి, రామనాథం, మైనారిటీ నాయకులు గౌస్భయ్, అయూబ్ ఖాన్, రామ్మూర్తి, దుర్గారాశి సతీష్, నిరంజన్ రెడ్డి, రాము, పండు, కుమార్ తదితరులు ఉన్నారు.



# మంత్రి పువ్వాడ అజయ్‌ను కలసి ఆశీస్సులు తీసుకున్న అంగన్వాడీ సూపర్వైజర్లు

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

జిల్లాలో అంగన్వాడీ రాత పరీక్షలలో మంచి మార్కులు సాధించి అంగన్వాడి సూపర్ వైజర్ పోస్ట్ సాధించిన వారు సోమవారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ను కలసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతు విధులు సక్రమంగా నిర్వహిస్తు ప్రజల మన్ననలు పొందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో మధిర అంగన్వాడీ సూపర్వైజర్ జక్కుల నాగసత్యావతి, బీ.సరిత, ఎం. నాగమణి, రాధిక, తాల్లూరి సావిత్రి, పుష్ప, తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 1న, ఖమ్మం కలెక్టరేట్ ముందు

# ధర్నాను జయప్రదం చేయండి



**ఐఎఫ్‌టియు**

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

తెలంగాణ ప్రగతిశీల భవనిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో ఈరోజు తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాల సాధనకై ఫిబ్రవరి 1న ఖమ్మం ముందు జరుగు ధర్నాను జయప్రదం చేయాలని పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలంగాణ ప్రగతి శీల భవనిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు గోసు పుల్లయ్య పేరబోయిన వెంకన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించినట్లుగా భవన నిర్మాణ కార్మికులందరికి ఉచితంగా మోటార్ సైకిల్ ఇవ్వాలని, ప్రమాద మరణానికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని, శాశ్వతంగా వైకల్యానికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని, పెళ్లికానుక ప్రసుతి సహాయం లక్ష రూపాయలు ఇవ్వాలని 60 సంవత్సరాల నిండిన కార్మికులకి 6000 రూపాయలు పెన్షన్ సౌకర్యం కల్పించాలని భవన నిర్మాణరంగ కార్మికుల పిల్లలకు స్కాలర్షిప్లు మంజూరు చేయాలని ఇల్లు లేని భవనిర్మాణ కార్మికులకు డబల్ బెడ్రూంలో మంజూరు చేయాలని సొంత జాగా కలిగిన కార్మికులకు ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని పెండింగ్ క్లెయిమ్స్ వెంటనే చేయాలని తదితర డిమాండ్లతో ఫిబ్రవరి ఒకటో తారీకు ఖమ్మం కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించడం జరుగుతుంది. కావున ఈ ధర్నాలో జిల్లాలోని ఉన్నటువంటి భవనిర్మానం కార్మికులు అత్యధిక సంఖ్యలో పాల్గొని ధర్నాని జయప్రదం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గూగుల్ పటేల్, గొడుగు విజయ్, ఆడెపు కోటేశ్వరరావు, వీరబాబు, ప్రభాకర్, ఐఎఫ్టియు ఖమ్మం ఏరియా కార్యదర్శి కే శ్రీనివాస్ ఐ ఎఫ్ టి యు పాలేర్ ఏరియాకార్యదర్శి పగిడికత్తులు రామదాస్, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# చామకూరి వెంకన్న కుటుంబ సభ్యులను పరామర్శిం చిన ఎమ్మెల్సీ మధుసూదన్

**తిరుమలాయపాలెం, కెరటం న్యూస్**



తిరుమలయపాలెం మండలం పిండిప్రోలు గ్రామం సొసైటీ చైర్మన్ చామకూరి రాజు గారి తండ్రి గారైన వెంకన్న గారు ఈ నెల 17వ తారీఖున స్వర్గస్తులైనారు. వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ గారు చామకూరి రాజు కుటుంబ సభ్యులను వారి నివాసంలో పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ముత్యాల వెంకట అప్పారావు గారు , దొండేటి అశ్విన్ గారు మరియు గ్రామ శాఖ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాద దంపతులపై దాడిచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

న్యాయవాద దంపతులపై దాడి చేసిన నిందితులను అరెస్టు చేయాలని జిల్లా కలెక్టర్ గారిని కలవడం జరిగింది. నిందితుల కు కొమ్ము కాస్తు కేసును నీరుగార్చిన పోలీస్ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని, ఎస్సి ఎస్టి అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, న్యాయవాద దంపతులపై దాడి చేసిన భాను ప్రసాద్ వారి కుటుంబాన్ని తక్షణమే అపార్ట్మెంట్ నుంచి ఖాళీ చేయాలని అలాగే న్యాయ దంపతులకు



బహిరంగ క్షమాపణ చెప్పాలని, విన్నవించడం జరిగింది. అలాగే నూతన కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చౌక్ నుంచి ఏర్పాటు చేయాలని ,పాత బస్టాండ్ నుంచి నూతన కలెక్టరేట్ వరకు పది రూపాయల చార్జితో బస్సు సౌకర్యం కల్పించాలని ,తమ తమ పనుల మీద కలెక్టర్ కార్యాలయానికి వచ్చిన వారికి ఐదు రూపాయలతో భోజన సదుపాయం ఏర్పాటు చేయాలని, అదేవిధంగా నూతన కలెక్టర్ ఆవరణలో భారత రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహాన్ని ప్రతిష్టించాలని కోరడం జరిగింది. అలాగే పువ్వాడ ఉదయ నగర్ లో ఉన్నటువంటి సర్వేనెంబర్ 192 లో గల రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని కోరడం జరిగింది. ఈ విషయాలపై గౌరవ కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో బిసి, ఎస్సి, ఎస్టి, మైనార్టీ ల ఐక్య వేదిక చైర్మ,న్ డాక్టర్ కె వి కృష్ణారావు, కన్వీనర్ గుంతేటి వీరభద్రం, నాయకులు పెరుగు వెంకటరమణ యాదవ్ ,నకిరికంటి సంజీవరావు ఆర్పీఐ( ఏ)ఉమ్మడి ఖమ్మం నల్గొండ జిల్లా ఇంచార్జ్ ,బద్రునాయక్ ,లిక్కి కృష్ణారావు ,సతీష్ నాయక్ ,ఉపేంద్ర నాయక్ ,రమ్య ,మైనార్టీ నాయకులు అబ్దుల్ రెహమాన్ పాల్గొన్నారు.

# నకరికంటి సంజీవరాకు ఘన సన్మానం

**ఖమ్మం, కెరటం న్యూస్**



హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది ఖమ్మం జిల్లా వాసి బహుజన వేదిక ఉద్యమ నేత అయిన ఎం సంజీవరావు చేసిన పోరాటాలు ఉద్యమాలు మరియు ముఖ్యంగా కార్మిక సంక్షేమ హక్కుల చట్టాలపై విస్తృతంగా బలమైన ఉద్యమాలు నిర్మించి చేసిన సేవలకు గుర్తించి సన్మానం చేసి ఆయన సేవలను కొనియాడారు, సంజీవరావు ఎమ్మార్పీఎస్ బీఎస్పీ సిఐటియు తదితర సంఘాల్లో పార్టీల్లో పనిచేశారు సుమారుగా 20 సంవత్సరాలు వివిధ పార్టీల్లో సంఘాల్లో పనిచేశారు, 12-12-2012 సంవత్సరంలో కార్మికుల కోసం భోజన బిల్డింగ్ వర్కర్స్ యూనిని వ్యవస్థాపక అధ్యక్షులు హోదాలో సంఘటిత అసంఘటిత కార్మికుల సమస్యల హక్కుల చట్టాలపై గత 12 సంవత్సరాల క్రితం నుంచి వారికి అందాల్సిన ఉన్న సంక్షేమ పథకాలపై అదే విధంగా కృషిచేసిన సంజీవరావు సేవలకు గుర్తింపుగా గణ సన్మానం చేసి వారి సేవలను గుర్తించి గౌరవించారు ఈ సందర్భంగా ఆర్టిఐ పార్టీ ఆఫ్ ఇండియా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు స్థాపించిన పార్టీలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జిగా బాధ్యతలు కొనసాగుతున్నాయి సంజీవ గారు మాట్లాడుతూ తనకు చేసిన సేవలకు గుర్తించి సన్మానం చేసి గౌరవించిన వారికి కృతజ్ఞతలు తెలుపుతూ భోజనాలు పక్షాన పనిచేస్తూ భోజనాలకు రాజ్యాధికారం ఎక్కి విధంగా కృషి చేస్తానని భోజనాలకు హామీ ఇచ్చారు.

# పేదల ఆరోగ్యం కోసమే బస్తీదవాఖాన



## రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

పేదలకు నాణ్యమైన వైద్యంను మరింత చేరువ చేసేందుకే బస్తీలలో బస్తీ దవాఖానలను ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఖమ్మం నగరం 37వ డివిజన్ పాత మున్సిపల్ కార్పొరేషన్ భవనంలో రూ.4.98 లక్షలతో ఏర్పాట చేసిన బస్తీ దవాఖానను మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద, మద్యతరగతి కుటుంభాలకు వైద్యాన్ని మరింత చేరువ చేసేందుకు రాష్ట్రప్రభుత్వం బస్తీ దవఖానాలను ఏర్పాటు చేస్తుందని, ప్రజలందరు సద్వినియోగం చేసుకుకోవాల న్నారు. వైద్యం కోసం పేద ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్ళకుండా బస్తీలలో దవఖానాలను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు.బస్తీ దవఖానాల సేవలను ప్రజలు వినియోగించుకోవాలని ప్రస్తుతం చిన్న, చిన్న అనారోగ్య సమస్యలకు కూడా పైవేటు ఆసుపత్రులలో వేలాది రూపాయల ఖర్చు అవుతుందన్నారు.ఇంతకు ముందు ఏ ప్రభుత్వం కూడా పేదల ఆరోగ్యం కోసం ఆలోచించలేదని ప్రభత్వం పేదల ఆరోగ్యం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని గుర్తుచేశారు.కార్పోరేట్ వైద్యాన్ని పేదలకు అందించేందుకు ప్రభుత్వం కృషిచేస్తుందని ఆయన గుర్తు చేశారు. ఆరోగ్య తెలంగాణే లక్ష్యంగా బస్తీలలో దవాఖానలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో కార్పోరేషన్ పరిధిలో మరిన్ని దవాఖానలను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్, మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహరా, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కమిషనర్ మల్లీశ్వరి, డి.ఈ.నవ్య జ్యోతి, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్యులు పాల్గొన్నారు.



## మందడి ఇజ్రాయెల్ ను పరామర్శించిన టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు

**తిరుమలాయపాలెం, కెరటం న్యూస్**

పాలేరు నియోజకవర్గం తిరుమలయపాలెం మండలం తిరుమలయపాలెం గ్రామంలో ఇటీ వల అనారోగ్యంతో బాధపడుతున్న మందడి ఇజ్రాయెల్ని టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు పరామర్శించారు.



## తాతా నిఖిల్‌కు నివాళులు అర్పించిన కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

బెంగళూరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ అద్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ సోదరుడు తాతా విశ్వేశ్వరరావు, నాగమణి దంపతుల కుమారుడు తాతా నిఖిల్ మృతి చెందారు. తిరుమలయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలోని వారి నివాసమునకు వెళ్లి వారి కుటుంబాన్ని కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం నిఖిల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. వారితో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ కాపు సీతా లక్ష్మి, కాపు కృష్ణ, తాతా వెంకట కృష్ణయ్య, వెంకట అప్పారావు తదితరులు ఉన్నారు.



# జాతిని నడిపించిన గొప్ప యోధుడు నేతాజీ

**నేతాజీ దేశ భక్తి, క్రమశిక్షణ స్ఫూర్తిదాయకం**

**సమరవీరుల్లో అగ్రగణ్యుడు నేతాజీ**

**నేతాజీ విముక్తి పోరాటం అజరామం**

**నేతాజీ దేశభక్తి ఆదర్శనీయం**

**నేతాజీకి బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు ఘన నివాళి**



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

స్వాతంత్ర్య సంగ్రామంలో యావత్ జాతిని ఉర్రూతలూగించి ముందుకు నడిపించిన గొప్ప నాయకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. నేతాజీ జయంతి సందర్భంగా ఎంపీ నామ ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ మేరకు ఎంపీ నామ సోమవారం ఇక్కడ ఒక ప్రకటన విడుదల చేశారు. నామ మాట్లాడుతూ ఆయన దేశ భక్తిని, క్రమశిక్షణను నేటి యువత స్ఫూర్తిగా తీసుకుని, ముందుకు సాగాలని అన్నారు. క్రమశిక్షణ, దేశభక్తి మెండుగా ఉన్న గొప్ప పోరాట యోధుడు నేతాజీ అన్నారు. ఆయన ప్రసంగాలకు లక్షలాది మంది ప్రేరణ పొంది, స్వాతంత్ర్య సంగ్రామంలో ముందుకు నడిచారని అన్నారు. స్ఫూర్తిదాయక ఉపన్యాసాలతో ప్రజలను ప్రేరేపించిన అత్యంత ప్రజాదరణ కలిగిన నాయకుడిగా చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరవీరుల్లో నేతాజీ అగ్రగణ్యుడని అన్నారు. అలుపెరుగని, ఓటమి లేని పోరాటయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని నామ ఘనంగా నివాళులర్పించారు. ప్రతిష్టాత్మకమైన సివిల్ సర్వీస్ నుంచి వైదొలగి స్వాతంత్ర్య సంగ్రామం వైపు అడుగులు వేశారని, తండ్రి నుంచి వచ్చిన జాతీయ వాదం బోసును స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రధాన పాత్ర వహించేలా చేసిందన్నారు. బ్రిటీష్ దాస్య శృంఖలాల నుంచి ప్రజల విముక్తి కోసం నేతాజీ చేసిన పోరాటం అజరామమని పేర్కొన్నారు. దేశభక్తి, జాతీయ వాదం సుభాష్ రక్తంలో జీర్ణించుకుపోయి బ్రిటీష్ నిరంకుశత్వానికి వెరవకుండా ఎదురు నిలిచి, ఆద్యాంతం పోరాడారని అన్నారు. సుదీర్ఘకాలం స్వాతంత్ర్య పోటాటం నడిపిన ఈ మహనీయుడి దేశ భక్తి అందరికీ ఆదర్శనీయమన్నారు. ఆయన దేశానికి అందించిన నిస్వార్ధ సేవలను స్మరించుకుంటూ ఆయన జన్మదినాన్ని ' పరాక్రమ్ దివస్ గా జరుపుకుంటున్న సందర్భంగా ఆ మహానీయుడుకి ఇవే ఘన నివాళులు అన్నారు. ఆజాద్ హింద్ ఫౌజ్ స్థాపించి, స్వాతంత్ర్య సంగ్రామంలో కీలక పాత్ర వహించిన నేతాజీ మరణం లేని నాయ కుడన్నారు. కోట్లాది మంది భారతీయుల గుండెల్లో ఆయన చెరగని ముద్ర వేశారని నామ కొనియాడారు.

# ఎంపీ గాయత్రి రవి మరెన్నో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

## గాయత్రి జన్మదిన సందర్భంగా క్యారమ్స్ పోటీలు ప్రారంభం




**ఖమ్మం, కెరటం న్యూస్**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని , అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు ఆకాంక్షించారు. ఈనెల 24న ఎంపీ గాయత్రి రవి జన్మదిన సందర్భంగా ఖమ్మం ప్రెస్ క్లబ్ లో జర్నలిస్టుల మధ్య క్యారమ్స్ పోటీలను నిర్వహించారు. అడ్వాన్సుగా ఒకరోజు ముందుగా ఎంపీ గాయత్రి రవి జన్మదిన వేడుకలను నిర్వహించి కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గుద్దేటి రమేష్ బాబు మాట్లాడుతూ కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో గాయత్రి రవి జర్నలిస్టులకు నిత్యవసర వస్తువులను అందజేశారని, ప్రతి పండగ, ఇతర శుభా కార్యాలకు గాను తన వ్యక్తిగతంగా జర్నలిస్టులకు ఆర్థికంగా సాయపడుతూ వస్తున్నారని తెలిపారు.



అటువంటి నాయకులు ప్రజలకు అందుబాటులో ఉండటం సంతోషదాయకమన్నారు. నేడు జరుపుకునే జన్మదిన వేడుక భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా ఉంటూ, ఆయురారోగ్య , అష్ట ఐశ్వర్యలతో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కొరకొప్పుల రాంబాబు, బిక్కీ గోపి, ముత్యాల కోటేశ్వరరావు, యలమందల జగదీష్, అమరవరపు కోటేశ్వరరావు, టీఎస్ చక్రవర్తి, వనం నాగయ్య, జీవన్‌రెడ్డి, పిన్ని సత్యనారాయణ, పానకాలరావు, రోసి రెడ్డి, జానీ భాషా,ఉత్కంఠం శ్రీను, యాదగిరి, అశోక్, పురుషోత్తం, సాయి, ఉపేందర్, రవి, ఈశ్వరి, సంపత్, వెంకటేశ్వర్లు, మధు, నాగేశ్వరరావు, మల్సూరు, పులి శ్రీనివాస్, వెంకటేష్, గోపి, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సేవకు సత్కారం

కెరటం న్యూస్, ఖమ్మం (జనవరి-23).

**అతను ఓ సాదాసీదా ఉద్యోగి. సహచర ఉద్యోగులకు అన్నల అండగా ఉండే వ్యక్తి.ఎప్పుడు ఏ ఒక్కరినీ నొప్పించని నైజం కలిగిన అతని తత్వం.సహాయమని వచ్చిన నిస్సహాయులకు ఆసరా కల్పిస్తాడు.కష్టమొచ్చిందని కాపాడమని అడిగిన వారికి ధైర్యాన్ని ఇస్తాడు.ఆర్థిక సహాయం చేయడంలో అతని చేతికి ఎముక ఉండదని చెప్తుంటారు.సామాజిక సేవ చేయడంలో ముందంజలో ఉంటాడు.సహచర ఉద్యోగులతో కలియాడుతూ అంచెలంచెలుగా ఎదుగుతూ ఉద్యోగులకు పెద్దన్నగా పేరు సంపాదించాడు.కుల,మతాలు,రాజకీయాలకు అతీతంగా సేవ చేయడంలో ఆయనకు సాటేవరు....? ఇప్పుడు టీఎన్జీవోస్ యూనియన్ కు ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక సంఘాల జేఏసి చైర్మెన్ గా పగ్గాలు చేత బట్టి ,ఉద్యోగుల సంక్షేమానికి శ్రీకారం చుట్టేస్తున్నారు.కోవిడ్ ఫస్ట్ ,సెకండ్ వేవ్ లో నిరుపేద కుటుంబాలకు మూడు నెలలపాటు నిత్యాన్నదానం, నిత్యావసర సరుకులు,కాయకురాలు పంపిణీ చేసి మానవత్వం చాటుకున్నారు.ఇట్టి సేవకు జాతీయ సేవ పురస్కారం దక్కడం పట్ల సహచర ఉద్యోగులు,మిత్రులు ప్రజా ప్రతినిధులు, ప్రజలు,అధికారులు అభినందలవర్షం కురిపించారు. విశేష సేవలందిస్తూ, ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ అందరివాడిగా గుర్తింపు తెచ్చుకున్న అఫ్జల్ హసన్ కు జాతీయ సమైక్యతా అవార్డు వరించింది. గత కొన్నేళ్లుగా ఉద్యోగ సంఘం నాయకుడిగా మాత్రమే కాక, సామాజిక స్పృహ కలిగిన మానవతా వాదిగా అఫ్జల్ సేవ చేస్తున్నారు. తన వ్యక్తిగతంగా కొంత, స్నేహితులు, ఇతర వర్గాల మిత్రులను కలుపుకుంటూ తనదైన శైలిలో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు.**



**అఫ్జల్ హసన్ కు అరుదైన గౌరవం..!!**

**జాతీయ సమైఖ్యతా అవార్డు ప్రదానం..!!**

**హర్షంవ్యక్తం చేస్తున్న ఖమ్మం జిల్లా టీఎన్జీవోలు , జేఏ సీ నాయకులు**



ప్రపంచాన్ని గడగడలాడించి ఎందరికో అన్నం-నీళ్ల దక్కకుండా చేసిన మహమ్మారి కరోనాను ఎదుర్కోవడంలో అఫ్జల్ హసన్ విస్తృతంగా పని చేశారు. కరోనా మొదటి రెండవ దశల్లో ఖమ్మం పాండురంగాపురం కేంద్రం గా అక్కడ ఉండే కార్మికులు, వలస కూలీలు, నిరుపేదలకు నిత్యం అన్నదానం నిర్వహించారు. సొంత ఖర్చులు వెచ్చించి ఆకలితో ఉన్న ఎందరో అభాగ్యులను అక్కున చేర్చుకున్నారు..

కరోనా లాక్ డౌన్ వల్ల కూలీ,నాలీ చేసుకునే పేదలకు పని లేక ఇబ్బందులుపడటం చూసి అఫ్జల్ హసన్ చలించి పోయారు. తన శక్తి మేరకు బియ్యం, నిత్యవసర సరుకులు కొనుగోలు చేసి ఖమ్మం నగరంలో అన్ని కాలనీల్లోనీ పేదలకు వితరణ చేశారు. ఏ ఒక్కరూ పస్తులుండకూడదనే సంకల్పంతో సొంత లాభం కొంత మానుకుని ప్రజలకు సేవలందించేయారు ..

అపల్ సేవా కార్యక్రమాలు ఏడాది పొడవునా కొనసాగుతూనే ఉంటాయి. అఫల్ హసన్. ప్రతియేటా తన జీతంలో కొంత భాగం తన కుమార్తే రూహి హాసన్ పేరుతో వితరణ చేస్తుంటారు.. అన్నం ఫౌండేషన్ సహా ఖమ్మం నగరంలోని అన్ని అనాథ అశ్రమాలు, మానసిక వికలాంగ కేంద్రాలకు చేదోడు వాదోడుగా ఉంటూ వారిని అన్ని విధాలు ఆదుకుంటున్నారు అఫ్జల్.





**కోవిడ్ సమయంలో మానవత్వం చాటిన అఫ్జల్ హసన్ గారు...**

ప్రపంచాన్నే ఓ కుదుపు కుదేసిన కరోనా వైరస్ వ్యాప్తికి ప్రజలు ఎ ట్ట ల ా్ల



రాలిపోయారు.కరోనా ఫస్ట్, సెకండ్ వేవ్ లలో కరోనా మహమ్మారి వైరస్ విజృంభించిన నేపథ్యంలో,మనుషులలో మానవత్వం నశించి పోతున్న సమయంలో...వైరస్ వ్యాప్తికి ప్రజలు కుదెలవుతూ... ఉపాధి కోల్పోయి,పూట గడవక పస్తులున్న సమయాల్లో...ఆపన్న హస్తం అందించి...అఫ్జల్ హసన్ గారు మానవత్వం చాటారు.ఖమ్మం నగరంలోని పేద ప్రజలకు మూడు నెలలపాటు నిర్త్యవసర సరుకులను అందించి ఔదార్యం చాటారు.సామాజిక బాధ్యతగా తీసుకుని,ప్రాణాలను సైతం లెక్క చేయకుండా సేవతత్వం చాటారు.

**ఉద్యోగులకు అండగా నిలిచిన అఫ్జల్ హసన్ గారు....**

15 ఏళ్లుగా ఉద్యోగ సంఘాల్లో ఉంటూ,ఉద్యోగుల అధరాభిమానలు చురగొంటూ...ఉద్యోగ సంఘాల మెప్పు పొంది...టీఎన్జీవోస్ యూనియన్ కు జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టినప్పటినుంచి ఉద్యోగుల పక్షపాతిగా కీర్తిని ఇనుమడింప చేసుకున్నారు.ఉద్యోగుల సమస్యల పట్ల సత్వరమే స్పందించి,కుటుంబ సభ్యులుగా భావించి సమస్య ఎంత జఠిలమైనప్పటికి ఎదురెల్లి సాధించడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య.జిల్లా అధ్యక్షులుగా అఫ్జల్ హసన్ గారు బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి నేటికి వారిలో సహచర ఉద్యోగుల్లో ఉత్సాహాన్ని ఇస్తున్నారు. ఉద్యోగుల్లో ఆత్మ విశ్వాసం పెంచేందుకు ...మానసిక ఒత్తిడిని తగ్గించే విధంగా ఆటల పోటీలు



నిర్వహించడం.

మహిళా ఉద్యోగులను ఆడపడుచులుగా గౌరవిస్తూ జిల్లా వ్యాప్తంగా ఉన్న మహిళ ఉద్యోగులకు చీరలు పంపిణీ చేసి వారి మనసులో సుస్థిరస్థానం ఏర్పరుచుకున్నారు.

రెండు తెలుగు రాష్ట్రాలలోనూ అఫ్జల్ హసన్ లాంటి సేవా మూర్తులు, సమాజహితం కోరే అనేక మందిని హైదరాబాద్ కు చెందిన హెల్త్ కేర్ ఇంటర్నేషనల్ అనే స్వచ్చంధ సేవా సంస్థ గుర్తించింది. రెండు తెలుగు రాష్ట్రాలలోని సమాజిక సేవ చేస వారిని జాతీయ సమక్య త అవార్డుకు ఎంపిక చేసింది. ఇందులో ఎస్పీ స్థాయి అధికారులు, డాక్టర్లు, లాయర్లు, సైన్టిస్టు లు పాత్రికేయులు రాజీకీయ, మేథావి వర్గాలకు చెందిన అనేక మంది ఉన్నారు. వారందరినీ గుర్తించిన హెల్త్ కేర్ ఇంటర్నేషనల్ అనే స్వచ్చంధ సేవా సంస్థ ఘనంగా సత్కారించింది. రిపబ్లిక్ డే సందర్భంగా హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అవార్డుల ప్రధానోత్సం చేసింది.

ఏ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కేంద్ర మాజీ మంత్రి, తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ చైర్మన్ శ్రీ సముద్రాల వేణుగోపాల చారి గారు, బీసీ కమిషన్ చైర్మన్ శ్రీ వకుళాభరనం కృష్ణ మోహన్ గారు, డాక్టర్ చిల్లా రాజేశేఖర్ రెడ్డి, లలితా పరమేశ్వర దేవస్థానం అధ్యక్షులు , శ్రీమతి ఎర్రబల్లి ఉషా దయాకర్ రావు, పంచాయితీ రాజ్ శాఖ మంత్రివర్యులు సతీ మణి, శ్రీ మాగంటి కుమారమ్మ జూబ్లీహిల్ ఎమ్మెల్యే మాంగటి గోపినాథ్ గారి మాతృమూర్తి చేతుల మీదుగా టీఎన్జీవో ఖమ్మం జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హసన్ ఈ అవార్డులను అందుకున్నారు.

అఫ్జల్ హసన్ కు అవార్డు దక్కడంపై ఖమ్మం జిల్లా టీఎన్జీవోలు, ఆయన కుటుంబ సభ్యులు, స్నేహితులు, పుర ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా సేవ చేస్తున్న అఫ్జల్ భాయ్ కు సరైన గుర్తింపు లభించిందని సంతోషం వ్యక్తం చేశారు. ఎలాంటి స్వార్థం లేకుండా సేవ చేసే అఫ్జల్ హసన్ లాంటి వ్యక్తులకు లభించే ఇలాంటి అవార్డుల వల్ల వారు మరింతో మందికి సాయపడే అవకాశం దక్కుతుందని అభిప్రాయపడుతున్నారు.





